దేశ రాజకీయాలు

రానున్న ఎన్నికలు ★ ★ ★

★ ★ ★ మితవాదశక్తుల ఎత్తుగడలు

ఆంధ్రప్రదేశ్, అస్సాం వంటి పెక్కు రాష్ట్రాలలో మార్చి రెండో వారంలో ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్రపతి పాలన ఉన్న పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలో మాత్రం ఇంకా ఎన్నికల తేదీల ప్రకటనలు జరగలేదు.

భుట్టో ప్రలాపాలు ఇంకా సాగుతూనే ఉన్నా యుద్ధం ముగిసింది. ఇప్పట్లో తిరిగి యుద్ధ ప్రమాదంలేదు. సాధ్యమైనంత త్వరలో మామూలు పరిస్థితి లేర్పడటం అవసరం కనుకనే షెడ్యూలు ప్రకారం శాసనసభల ఎన్నికలకు ప్రభుత్వం ప్రతిపాదించగా, దాదాపు అన్ని ప్రతిపక్షపార్టీలూ అంగీకరించాయి.

అత్యవసర పరిస్థితి కొనసాగుతూనే ఉంది. ఎన్నికలకుముందు ఫిబ్రవరిలో ఈ విషయమై తిరిగి పరిశీలించి, అత్యవసరపరిస్థితిని కొనసాగించడమా, లేదా అనే అంశంపై ప్రభుత్వం నిర్ణయం చేస్తుందని ప్రధాని ప్రకటించారు. దేశమంతటా కాకుండా ఏదో ఒక ప్రాంతంలో మాత్రమే అత్యవసర పరిస్థితి కొనసాగించాలనే ప్రభుత్వ ఎత్తుగడ, ప్రతిపక్షాల ప్రతిఘటన ఫలితంగా భగ్నమైంది.

ఆర్థిక పరిస్థితి అదనపు భారాలను మోస్తున్నది. బంగ్లాదేశ్‌కు ఆర్థిక సహాయం చేయాలి. నష్టపోయిన రక్షణ శక్తిని పూడ్చుకోవాలి. స్వావలంబన చర్యలు చేపట్టాలి. దేశీయ వనరుల సేకరణకు ప్రత్యేక కృషిచేయాలి. ఈ కృషిలో ప్రజలపై భారం పడకుండా జాగ్రత్తపడాలి.

కాని, ఈ జాగ్రత్త లేవీ ప్రభుత్వం తీసుకోవటంలేదు. అసలా దృష్టిలేదు. నాలుగో ప్రణాళికపై మధ్యంతర సమీక్షలో ప్రణాళికా మంత్రి సుబ్రహ్మణ్యం పాతపాటే పాడారు. ఆర్థిక మంత్రి చవన్ విధించిన పన్నులలో హెచ్చుభాగం ప్రజలపైన, మధ్యతరగతిపైనే మోపబడ్డాయి.

ఒకటి రెండు చర్యలను ప్రభుత్వం తీసుకోలేదని కాదు.

పి. యల్. 480 దిగుమతులు రద్దు

అమెరికా నుండి పి. యల్. 480 దిగుమతుల క్రింద గోధుమ, వరి దిగుమతులన్నీ జనవరి 1 నుండి ఆపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిజానికిందులో విశేషమేలేదు ఏమంటే గోధుమ,వరి ధాన్యాల ఉత్పత్తిలో దేశం స్వయంసమృద్ధి సాధించింది. ఇక మనకు దిగుమతుల అవసరమే లేదు. కనుక పి. యల్. 480 దిగుమతులను నిషేధించడంలో విశేషం లేదు. నిషేధించకపోతేనే చెప్పుకోవాలి.

రానున్న ఎన్నికలలో ఆర్థిక సమస్యలు ప్రధాన పాత్ర వహిస్తాయి. పెట్టుబడిదారీ పరిధిలో, అమెరికాపై ఆధారపడి ఏదో అభివృద్ధి సాధించగలమనే భ్రమలు బద్దలౌతున్నాయి. అమెరికానుండి ఆర్థిక సహాయం, యంత్ర పరికరాల దిగుమతి, ఇతర సాంకేతిక సహాయంకూడా మందగిస్తున్నాయి.

ఇది అనివార్యం. ఈ సవాలును భారతదేశం ఎదుర్కోవాలి.

అందుకు తొలి చర్య : దేశంలో పారిశ్రామికోత్పత్తిని పెంచడం. అది జరగాలంటే, గుత్త వర్గాల "సహాయ నిరాకరణను" ఓడించడం అవసరం.

పార్లమెంటు మధ్యంతర ఎన్నికల అనంతరం,కాంగ్రెసుపార్టీస్వభావంలో ఒక మార్పువస్తున్నది. సిండికేట్ అనుచరులు పెద్ద సంఖ్యలో కాంగ్రెసు పార్టీలో చేరుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో సిండికేట్ మొత్తం అదృశ్యమైంది. పాత అంతా కొత్త కాంగ్రెసులో చేరింది.

ఆంధ్రలో భూస్వామ్య, ధనిక వర్గాలన్నిటికీ ప్రాధాన్యం వహించే పార్టీగా కాంగ్రెసు రూపొందింది. ఇలాంటి రాష్ట్రాలలో, కాంగ్రెసుపార్టీ పట్టును బలహీనపరచి కాంగ్రెసు వెలుపల, లోపల ఉన్న వామపక్ష ప్రజాతంత్ర వాదులు వీలైనంతగా ఎన్నిక కానిదే రాష్ట్ర రాజకీయాలలో మార్పురాదు.

పంజాబ్, బీహార్

పంజాబ్‌లో అకాలీ మతశక్తులు నేటికీ బలంగా వున్నాయి. అందుకు వ్యతిరేకంగా లౌకికశక్తులన్నీ ఐక్యంగా పోరాడవలసి వుంది. కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీలమధ్య పంజాబ్‌లో యీ పాటికే ఒప్పందం కుదిరింది.

బీహార్‌లో కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా యివ్వడంద్వారా మంచి పని జరిగింది. సూత్రబద్ధమైనప్రాతిపదికపై కాంగ్రెసు వెలుపల లోపలఉన్న వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఎన్నికలలో పోటీ చేయగల అవకాశం ఏర్పడ్డది.

పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల ప్రకటన జరగలేదుగాని, వివిధపార్టీలు అందుకు సన్నాహాలు చేస్తున్నాయి. కమ్యూనిస్టు చదిలర వామపక్ష ప్రజాతంత్ర పార్టీలతో బెంగాల్ కాంగ్రెసు నాయకుడుకేంద్రమంత్రిసిద్ధార్థశంకర్ రే చర్చలు సాగించాడు. కాంగ్రెసుపార్టీతో సహాయితరవామపక్ష ప్రజాతంత్రపార్టీలతో ఐక్యతకై పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు సమితి పిలుపిచ్చింది.

కాంగ్రెసుపార్టీ స్వభావం ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధంగా వుంది. కనుక వివిధ రాష్ట్రాలలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులు అవలంబించే ఎన్నికల ఎత్తుగడలు వేర్వేరు రూపాలలో వుండక తప్పవు.

ఎన్నికలనగానే, ప్రచార సాధనాలు ప్రధాన స్థానం వహిస్తాయి గుత్త పత్రికలపై అదుపు ప్రవేశపెడుతామంటూ ప్రభుత్వం యిటీవల ప్రకటనలు చేసిందే తప్ప జరిగింది లేదు.

పుటలనుబట్టి ధరనునిర్ణయించే బిల్లు ఇంతవరకు కార్యరూపం ధరించలేదు. కేంద్రమంత్రి శ్రీనందినీశతపథి ప్రకటనలు చూస్తే మరో మూడు నెలల వరకు యీ బిల్లు విషయం ఆలోచనకే వచ్చేటట్లు లేదు.

రోజుకు 10 పేజీలకంటే ఎక్కువ కాకుండా మాత్రమే న్యూస్‌ప్రింటును అన్ని పత్రికలకు కేటాయించాలని ప్రభుత్వసలహా సంఘం తీర్మానించినట్లు ఒక వార్త వెలువడ్డది. మామూలుగా ఈసలహాను ప్రభుత్వంపాటించాలి.

గుత్త వర్గాల కుట్రలు

ప్రభుత్వం కొంపదీసి ఆ పనిచేస్తుందేమోనని, వెన్వెంటనే గుత్తపత్రికల సంఘ ప్రతినిధి శ్రీ జి. జి. కె. రెడ్డి ఒక ప్రకటన చేశారు. సలహా సంఘం పైన వివరించినట్లు తీర్మానమేమీ చేయలేదని, కనీసం స్థూలమైన అభిప్రాయ ఐక్యత కూడా లేదని అన్నారు. ఏది నిజం? సలహా సమితి చర్చలలో పాల్గొన్న కేంద్రమంత్రి నందినీశతపథి అసలు విషయాన్ని స్పష్టం చేయాలి ఆ విధంగా ఆమె ముందుకు వస్తారా లేక మౌనం పాటిస్తారా?

అధిక సంఖ్యాకులైన సిండికేట్ నాయకులే గాక,గుత్తపత్రికలన్నీ ఇపుడు ప్రధాని ఇందిరాగాంధీని విశేషంగా కీర్తిస్తున్నాయి. ఏడాదిపాటు, ప్రధానిని పదవీభ్రష్టం చేయాలని విశ్వ ప్రయత్నం చేసినవాళ్ళే తిరిగి ఆమె భక్తపరివారం అవుతున్నారు.

ప్రశంసలకు పొంగిపోయి, ప్రలోభాలకు లొంగిపోయి, కాంగ్రెసు నాయకత్వమూ, ప్రధాని ఇందిరాగాంధి, ఆర్థిక విధానాలలోనూ, గుత్త పత్రికలపై అదుపును విధించే విషయంలో వెనకడుగువేస్తే అది తీవ్ర పరిణామాలకు తోవ తీస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో నెలల తరబడి చర్చల తర్వాత ఒక అడ్‌హాక్ కమిటీ, ఒక ఎన్నికల కమిటీ ఏర్పడ్డాయి. వివిధ గ్రూపులు, ముఠాలు, వ్యక్తులను సర్దుబాటు చేయటం మినహా, కాంగ్రెసులోని ప్రజాతంత్ర శక్తులకు, యువతరానికి యీ కమిటీలలో ఎట్టి ప్రాతినిధ్యంలేదు. కనుక అవర్గాలలో సహజంగానే అసంతృప్తి వ్యక్తమౌతున్నది.

సోషలిజం యీ నాడు ప్రతి పార్టీకి ఆకర్షణీయమైన నినాదమైంది. జనసంఘం సైతం సోషలిజం అంటూ ప్రకటనలుచేయటానికివెనకాడటంలేదు.

వీనిలో నిజమైన గుత్త వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక శక్తులేవో, నకిలీ శక్తులేవో ప్రజలు విచక్షణతో పరిశీలించవలసిన సమయం రానున్న ఎన్నికలు. భూస్వామ్య,గుత్త వ్యతిరేక శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెసుపార్టీ బలాన్ని వీలైనంతగా బద్దలుగొట్టడం ద్వారానే, ఆంధ్రవంటి రాష్ట్రాలలో ప్రజాతంత్ర శక్తుల పురోగతి సాధ్యం.

(31-12-71)

బలరామమూర్తి

పెద్దోళ్ల గోత్రాలు

—స్కెచ్

"ప్రసూన"

చిన్నా, పెద్దా అధికార్లంతా నడిచీ, సైకిళ్ళ మీదా, జీపుల మీదా హడావిడిగా అత్రుతగా గెస్టుహౌసు అవరణలో వాలారు. అంతా కట్టుబట్టినట్టు చేతులు కట్టుకుని ఓ వారగా నిలబడ్డారు.

లోపలి గదిలోనుంచి అప్పయ్యగారి నీలయనగారి పిలుపుగాని బయటకురాలేదు. కానీ,లో దర్శ మిస్తాడనుకున్న అప్పయ్యగారు ఎంతసేపటికీ కదిలిరావడంలేదు. బయట నిరీక్షిస్తున్న వారిలో నీరసం అవరిస్తోంది. చెమటపడుతోంది. అసహనం పెరుగుతోంది. కలుపు జీంపు అలవాటులేని కొందరికి నిరీక్షణ అంటే ఏమిటో అప్పుడే అర్థమయ్యింది.

ఈసుగుసు,దారను మింగలేక కక్కలేక ఎళ్ళ మధ్య బిగించి విలవిల్లాడు దేహాన్ని ఎనాయకుడిగారి ఎ. సి. రూమ్ ముందు నిలబెట్టేసి, మనసుని ఎక్కడెక్కడో తిప్పుతున్నాడు.

పెద్ద ఆఫీసరుగారికి కాళ్ళు నీరుతున్నాయి. ఆయన కింది ఆఫీసరుగారికి సిగరెట్ తాగాలని వుంది. (ఈయన్ని ఎదార్థిసటు నెం. 1 అనుకోండాం,పొడి అక్షరాల్లో ఎదా. నెం. 1 అని కూడా అందాం). ఎదా నెం. 2 గారికి అలా బయట కెళ్ళి టీ త్రాగి రావాలనుంది. కాని మంత్రిగారు లోగా బయటకు వస్తారేమో లేదా పిలుస్తారేమో అని భయపడుతున్నాడు. ఎదా. 3 అందరి పరిస్థితీ ఇదే లాటిదేమీ కాదు. ఆయన వచ్చిన దగ్గర్నుంచి కావలసిన పొమ్మగి పనుస్తం అదే పనుకూర్చుని అందుగాను ఈ మధ్య ఎదాలి. ఈరోజు వాళ్ళ తిట్లన్నీ తనకి, మొత్తం పెద్దాఫీసరికి. ఆ పరంగానే ఆలోచిస్తున్నాడు ఎదా నెం 3. ఎదా. నెం. 4 గారి పరిస్థితి వేరు. కారు పెట్టాలని ఆఫీసు కొచ్చి పనికి. పెద్దాఫీసరు పనేమీ గ్రాంటే చెయ్యలేదు. ఇంటికెళ్ళనివ్వలేదు. కనీసం ఈ రోజైనా బయటకి రానివ్వకపోతే గాని, రేపు వెళ్ళి బయటికి చేరుకోవడం కష్టం. తను ఏమనుకొంటున్నాడు వెళ్ళాలి. పిల్లల్ని బయటికి వెళ్ళడానికి సిద్ధంగా వుండమని చెప్పి వచ్చాడు. అంతేకాదు ఇప్పటికే టికెట్లు రిజర్వు చేసుకున్నాడు కూడా. కాని, ఆ అప్పయ్యగారు ఉన్నదిలేదిప్పుడు, తను కదిలే దెప్పుడు? ఇంకా తను మ్యాడీ కొట్లాడు వెళ్ళినట్టే తాకట్టుపెట్టి డబ్బుతీసుకు రావాలి.

ఇంట్లో భార్య పిల్లలు తనకోసం ఎదురు చూసి చూసి ఏమనుకుంటున్నారో. అసలిప్పుడు ఇంటికి రావడానికి కుదరలేదని ఫోనెత్తి చెప్పెయ్యడానికి తనేమన్నా ఆఫీసరా ఇంటికో పోను వుండటానికి? ఈ వేళకు తను టికెట్లు రిజర్వు చేసుకున్న బస్సు కూడా బయలుదేరి వెళ్ళిపోయి వుంటుంది. అలా ఆలోచిస్తున్నాడతను.

కాని పెద్దాఫీసరుగారి కేంపు క్లర్కు వెంకట్రావు దారపైన చెప్పిన వేమీ కాదు. ఇంట్లో ఎనిమిదిమంది ఒంట్లో బాగా లేదు. డాక్టర్ని పిలుచుకు రావాలి. మందులు తెచ్చివ్వాలి. కాని అప్పయ్యగారవడంతో తను లీవు పెట్టడానికి వీల్లేదన్నాడు ఆఫీసరు. అందుచేత అతని మనసు ఇక్కడ లేదు.

తూనువ తెల్లారుతున్నప్పుడు వచ్చారంటా. చీకట్లు ముసురుతున్నా అప్పయ్యగారు బయటకు ఎప్పుడొస్తారో తెలియలేదు. అయినా అంతా నిలబడే వున్నారు ఏ క్షణాన ఆయన బయటకు వస్తాడో బయలుదేరతాడో ఎవరికీ తెలీదు. అందుచేత అలాగే నిటారుగా నిలుచుంటూ కాళ్ళకు తాడేసి కట్టేసినట్లు నిలబడుతున్నాడు.

జనాన్ని కొండయ్య మధ్యాహ్నం ఎన్నింటికయ్యేటికి రెండు కందాల అన్నం అవుతూ వుంటుందంటూ తినేవాడు. కాని నడ్డి నుంచి కాఫీ తప్ప కడుపులో మరేం పడకపోడంతో ఒళ్ళుకొంచం తూలుతోంది. కళ్ళలోంచి నీళ్లు వస్తున్నట్టుంది. కారణం నిన్నటి ఆఫీసరుగారి కొత్తకెళ్ళినప్పుడు అక్కడి ఫీయరుగారికి భోజనం పెట్టినవాడు. ఆ సంగతి మర్చిపోయాడు. బహుశా ఆఫీసర్లకు తప్ప మిగతా వాళ్ళకు ఆకలి మొయ్యడమన్నదో ఏమో.

కొండయ్య ఇంకా ఏమో ఆలోచిస్తూండగానే సెంటు మూయింపులతో నాయుడు బయటకు వచ్చాడు. పెంట వంటి మొగపులు తలబూపుతూ ఆయన కిరువైపుల్లా నడుస్తున్నారు.

ఇంతసేపూ బయటకోసం ఎదురుచూసినవి పై ఆఫీసరు వారి 'సహా'లు అంతా సంబర్లు వారీగా చేయ్యత్తి నమస్కారాలు దండాలు చేశారు బెంగాలీయుడు చూపులో.

అందరికీ ఓ చిర్నవ్వు పారేశాడాయన. డ్రైవరు కారు తీసుకొచ్చి దోమ తెరచి పట్టుకోగా అప్పయ్య వెనకసీట్లో వాలాడు.

ఉన్నతాధికారి దగ్గరిపాలిమ్మవి సైగ చేశాడు అప్పయ్య. ఉన్నతాధికారి కారు దగ్గరకు వచ్చి చేతులు కట్టుకు వంగి కారు లోపలికి చూశాడు.

"సుబ్బయ్య మావాడే తెలుసా? ఈయనే అంటూ ముందుసీట్లో కూర్చున్న పెద్దాఫీసరు వేపు చూపించాడు.

ఉన్నతాధికారి తలూపాడు.

"అన్ని డిపార్టుమెంటుల్లోనూ కంట్రాక్టులు చేసేదతనే. ఈ మధ్యన మనయ్య కూడా పెంచేస్తే విల్సారింటుందా? అ కంట్రాక్టులు కూడా మా వాడికే ఇచ్చెయ్యి!" అర్థమైందా అన్నట్టు చూశాడు.

అర్థమైందండి ... కాని, రూల్సు రెగ్యులేషన్స్...

"నాకెప్పుడూ నేర్పుతుంటే పద్దన రెగ్గులేషన్ ఆదెవ్వడు?"

మంత్రిగారితో పాటు కార్లో కూర్చున్న సుబ్బయ్య రెగ్‌లేషన్ అంటే మనిషి పేరు గాదనీ, రూల్స్‌లాంటివేననీ, అంటి కంట్రాక్టు రూల్సుతోపాటు వుంటుందనీ, ఏదో నెమ్మదిగా గొణిగాడు.

"సరిలేయ్యా ఆఫీసరూ. కావాలంటే రేపు రాజధానికెళ్ళాక రూల్స్ మార్పించేస్తాగాని కంట్రాక్టు సుబ్బయ్యకే ఇచ్చెయ్!" అనేసి "డ్రైవరూ, కారు పోనీ!" అంటూ నమస్కారాలందుకుంటూ సాగిపోయాడు. 'అమ్మయ్య!' అంటూ అంతా ఒక్కసారిగా నిట్టూర్చారు.